

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు వెంకట్

## ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను గెలిపించాలి

- బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు వెంకట్

అర్వపల్లి, నవంబర్ 25 : ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు గుంగాదరి వెంకట్ కోరారు. శనివారం అర్వపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ నుంచి బరిలో ఉన్న అభ్యర్థి ఏనాడు మాదిగల కోసం పాటుపడలేదన్నారు. ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ గెలుపు కోసం బీఆర్ఎస్‌వీ నాయకులు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గడ్డం వెంకన్న, భిక్షం, బాలస్వామి, ప్రవీణ్, శైలేందర్, నవీన్, అంజి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తిరుమలగిరి జడ్పీహెచ్ఎస్‌లో బాల సభ

తిరుమలగిరి, నవంబర్ 25 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు బాల సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తలెత్తే ప్రమాదాలు, బ్రూణహత్యలు తదితర అంశాలపై విద్యార్థులే వ్యాఖ్యాతలుగా వ్యవహరించి అవగాహన కల్పించారు. అలాగే పలు సమాజిక అంశాలపై అవగాహన కల్పించేలా నాటికలు ప్రదర్శించారు.

# పనిచేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

### కాంగ్రెస్ కరెంట్ ఇవ్వదు.. రైతు బంధు ఇవ్వదు

### ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

### నూతనకల్‌లో ఎన్నికల ప్రచారం

నూతనకల్, అక్టోబర్ 20 : బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటు పడిందని.. పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజక వర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే 24 గంటల కరెంట్ ఇవ్వరని, రైతు బంధు బంద్ చేస్తారని తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే సీఎం కేసీఆర్‌ను మరిచి పోవద్దని సూచించారు. తనను మరోమారు గెలిపిస్తే నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టినట్లు చెప్పారు. ప్రసుత్తం రైతులకు ఎకరానికి రూ.10 వేలు ఇస్తుండుగా నూతన మ్యానిఫెస్టో ప్రకారం రూ.16 వేలు అందివ్వనున్నట్లు తెలిపారు. అలాగే కల్యాణలక్ష్మి పథకం కింద రూ.2 లక్షలు, రూ.400కే గ్యాస్ సిలిండర్, సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతి పేద మహిళకు రూ.3 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే ప్రచార రథంలో మండల కేంద్రానికి రాగా బీఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీగా ఆయన వెంట వచ్చారు. డప్పులు, బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులతో ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతీసంజీవరెడ్డి, జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు చూడి లింగారెడ్డి, బత్తుల సాయిల్‌గౌడ్, బద్దం ప్రశాంత్‌రెడ్డి, మొగుళ్ల వెంకన్న, బత్తిని లింగయ్య, ఇరుగు మధు, నకిరేకంటి వెంకన్న, వెంకట్‌రెడ్డి, వీరుయాదవ్, వీరమల్ల యాదగిరి, బత్తుల విజయ్‌కుమార్, బత్తుల విద్యాసాగర్, సైదిరెడ్డి పాల్గొన్నారు.



నూతనకల్ ప్రచారంలో ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

### అభివృద్ధికి అండగా బీఆర్ఎస్‌లో చేరికలు : ఎమ్మెల్యే కిశోర్

తిరుమలగిరి, నవంబర్ 25 : బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై అండగా ఉండేందుకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ తెలిపారు. మండలంలోని మామిడాల పంచాయతీకి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు కృష్ణ, మహేశ్, మల్లయ్య, లింగయ్య, భిక్షం, నరేశ్‌తో పాటు పలువురు నాయకులు తిరుమలగిరిలోని నివాసంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సతీశ్ పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న ప్రజలు



తిరుమలగిరిలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు



మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో డమ్మీ ఈవీఎం ద్వారా కారు గుర్తుపై అవగాహన కల్పిస్తున్న వెంకటయ్య



నూతనకల్ : లింగంపల్లిలో డమ్మీ ఈవీఎం ద్వారా కారు గుర్తుపై అవగాహన కల్పిస్తున్న మల్లయ్య



అడ్డగూడూరులో డమ్మీ ఈవీఎం ద్వారా కారు గుర్తుపై అవగాహన కల్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



తిరుమలగిరిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# కారుకు ఓటేసి అభివృద్ధికి పట్టం కట్టండి

### ఇంటింటికీ బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

మోత్కూరు, నవంబర్ 25 : అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్‌ను ఆదరించి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను అశీర్వదించాలని మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య ప్రజలను కోరారు. శనివారం మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొండాపురం, జామచెట్లబావిలో బీఆర్ఎస్ నాయకుడు తీపిరెడ్డి మేఘారెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు దబ్బెటి విజయారమేశ్, బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, పురుగుల వెంకన్న, నాయకులు లక్ష్మయ్య, అనిత, అరుణ, భిక్షపతి పాల్గొన్నారు.

నూతనకల్ : కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని లింగంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య, ఉప సర్పంచ్ మున్న లింగయ్య, వెంకన్న, గంగయ్య, రాజేశ్, నరేశ్, వేణు, సైదులు, రవి, రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే కిశోర్ కుమార్‌ను భారీ మోజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు అడ్డగూడూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడకాల రణధీర్‌రెడ్డి, నాయకులు సోమిరెడ్డి పురుషోత్తంరెడ్డి, బైరెడ్డి నర్సిరెడ్డి, నీరటి పరశురాములు. పోలేపాక అబ్బయ్య, లోకేశ్, లక్ష్మి, బువ్వమ్మ, వినోద పాల్గొన్నారు.

తిరుమలగిరి : ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు తిరుమలగిరిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బత్తుల శ్రీధర్, తిరుపెల్లి వీరన్న, దిలీప్, కృష్ణమూర్తి, సాయిలు, రాజు, వికాస్, ప్రభుదాస్, పాషా, కిరణ్, సంతోశ్, సాయి, మహేశ్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంతో పాటు అన్నారం, వెలుగుపల్లి, గొట్టిపర్తి, కొత్తగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజక వర్గంలో అభివృద్ధి, దళిత బంధు కావాలంటే ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు రామచంద్రారెడ్డి, గోపగాని రమేశ్, గోపగాని శ్రీను, గునగంటి సంతోశ్, చెరుకు పరమేశ్, ఎల్లబోయిన భిక్షం, తునికి సాయిలుగౌడ్, తునికి లక్ష్మి, దొంగరి శ్రీను, మల్లెపాక వెంకన్న, ఆకారపు సైదులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లి, కుంచమర్తి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీ నర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, సర్పంచులు బైరబోయిన సునీతారామలింగయ్య, ఉగ్గం ఉపేంద్రాలింగరాజు, ఉప సర్పంచ్ ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు కడారి నరేశ్, దుబ్బాక ఎల్లంరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంతో పాటు వర్ధమానుకోట, శాంతినగర్, ఫణిగిరి, ఈటూరు, నాగారం బంగ్లా, విజయ్‌నగర్ కాలనీ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కుంభం కరుణాకర్, ఉప సర్పంచ్ గుంటకండ్ల వీరారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కోట సోమలింగం, బాలమల్లు, మల్లేశ్, కుమార్, అరుణమ్మ, కొణిరెడ్డి వేనుగోపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలో సర్పంచ్ షేక్ ఇంతియాజ్‌రజాక్ ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వడ్డాణం మధుసూదన్, సీనియర్ నాయకుడు మల్యాల నర్సయ్య, బీఎస్ ముదిరాజ్, ఏలేటి లింగారెడ్డి, మహిళ నాయకులు శేరి కవిత, సునీత, మంగమ్మ పాల్గొన్నారు.



తుంగతుర్తిలో డమ్మీ ఈవీఎం ద్వారా కారు గుర్తుపై అవగాహన కల్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



అర్వపల్లి : కుచమర్తిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్



నాగారం : నాగారంబంగ్లా ఆవాసం విజయనగర్ కాలనీలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మద్దిరాల మండల కేంద్రంలో డమ్మీ ఈవీఎం ద్వారా కారు గుర్తుపై అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ ఇంతియాజ్‌రజాక్